క్లుప్తంగా

ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు

కనిగిరి రూరల్: ముస్లింలకు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిర్వహించు కునే బక్రీద్ పండుగను నియోజకవర్గంలోని ముస్లింలంతా ఆనందంగా జరుపుకోవాల న్నారు. అల్లాహ్ కృపతో సర్వమానావళీ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరజి ల్లాలని ఆకాంక్షించారు.

వరికూటి బక్రీద్ శుభాకాంక్షలు

సింగరాయకొండ: నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్ చార్జి వరికూటి అశోక్‌బాబు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు భక్తిశ్రద్ధ లతో మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించి సుఖ సంతోషాలతో పండగ జరుపుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొండపి: మండలంలోని గోగినేనివారిపాలెం సచివాలయం పరిధి మిట్టపాలెంలో గురు వారం ఉదయం 7.30 గంటలకు గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుంది. అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీ ర్లుతో కలిసి కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పాల్గొంటారని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కార్యాలయం బుధవారం తెలిపింది. నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరింది.

టీబీ బాధితులు లేని సమాజమే లక్ష్యం



మాట్లాడుతున్న టీబీ జిల్లా కో ఆర్డినేటర్ రత్నకుమారి

సింగరాయకొండ: టీబీ బాధితులు లేని సమా జాన్ని సృష్టించడమే టీబీ ముక్తి పంచాయత్ ముఖ్య ఉద్దేశమని టీబీ జిల్లా కో ఆర్డినేటర్ రత్నకుమారి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం టీబీ వ్యాధిపై పం చాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి చైతన్యకృష్ణ మాట్లా డుతూ టీబీ వ్యాధి ట్యూబర్కులో సిస్ అనే మైకో బాక్టీరియా ద్వారా సంక్రమిస్తుందని, ఇది ప్రాణాంతక వ్యాధన్నారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలి

సింగరాయకొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేం ద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం సక్ర మంగా పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యాలు నెరవే ర్చాలని సర్పంచ్ తాటిపర్తి వనజ అన్నారు. మండలంలోని గోపాల్ నగర్, ఆర్ఎస్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆమె పరిశీలించారు. గుడ్లను పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యకర్త, ఆయాలకు పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సిబ్బం ది రామయ్య, జాన్ కిశోర్, ప్రణయ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

వలంటీర్, ఆమె భర్తపై యువకుడు దాడి

పామూరు: వలంటీర్, ఆమె భర్తపై అదే గ్రామానికి చెందిన యువకుడు దాడిచేసి గాయపరిచాడు. ఈ ఘటన బుధవారం పామూరులో జరిగింది. మండలంలోని కొత్తప ల్లి గ్రామానికి చెందిన వలంటీర్ కోటపాటి వర లక్ష్మి, ఆమె భర్త కోటపాటి కన్నారెడ్డి ఇటీవల పామూరులో ఎర్రచేలు ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కాగా వలంటీర్ ఆమెభర్త అమ్మ ఒడికి సంబంధించి కొత్తపల్లె గ్రామానికి చెం దిన కందుల ధనమ్మచేత తంబ్ వేయించారు. ముందుగా ధనమ్మకు ఆమె భర్త కందుల శ్రీకాంత్‌రెడ్డికి గొడవజరిగి ఉండగా తన భార్యతో ఎందుకు తంబ్ వేయించారు అంటూ పామూరులో వలంటీర్ ఉన్న నివాసానికి వెళ్లి ఆమెను, ఆమె భర్తను విచక్షణారహితంగా కొట్టాడు. దీనిపై క్షతగాత్రులు వరలక్ష్మి, కన్నా రెడ్డి దాడికి పాల్పడ్డ శ్రీకాంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాని కోరుతూ స్థానిక స్టేషన్‌లో ఎస్సై సురేష్‌యాదవ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సమయపాలన పాటించని కార్యకర్తలపై చర్యలు

హనుమంతునిపాడు: సమయపాలన పాటిం చని కార్యకర్తలు, సెంటర్లు సక్రమంగా నిర్వ హించని కార్యకర్తలపై శాఖ పరమైన చర్యలు తప్పవని వెలిగండ్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఇన్‌చార్జి సీడీపీఓ సరోజినీ అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం కార్యకర్తల సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంటర్లు సక్రమంగా నిర్వ హించడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం అం దిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిం చాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. సూపర్‌వైజర్లు షేక్ గౌస్‌నీషాబేగం, వెంటలక్ష్మి, క పావరం , కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ లబ్ధి

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



వేములపాడులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుర్రా

హనుమంతునిపాడు: కులాలకు, మతాలకు పార్టీలకు వర్గాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్క ఇంట్లో సంక్షేమ లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూ దన్ యాదవ్ అన్నారు. మండలంలోని వేములపా డులో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఇం టింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథ కాలు అమ్మఒడి, జగనన్న చేదోడు, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ విద్యా దీవెన, సున్నా వడ్డీ, పింఛన్లు, పక్కా ఇళ్లు, తదితర పథకాలు అందుతున్నాయా లేవా అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తే మన ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుందన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం నేరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డిదన్నారు. వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల కాలంలో రూ.2 లక్షల కోట్లు నేరుగా ప్రజల బ్యాంక్ ఖాతాలో జమయ్యాయన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగ నన్న సురక్షలో భాగంగా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుం దన్నారు. ప్రజలందరికీ పాలన చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహి స్తుందన్నారు. వలంటీర్లు ఇంటింటికీ తిరిగి సమ స్యలు తెలుసుకొని అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తయారు చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ జీవీ కృష్ణారావు, సర్పంచుల సంఘ అధ్య క్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, వైస్ ఎంపీపీ కొదమల బెంజీ, గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, మాజీ సర్పంచుల సంఘ అధ్యక్షుడు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, డి.పిచ్చిరెడ్డి, సాని కొమ్ము రంగనాయకులరెడ్డి, ఇతర నేతలు పాల్గొ న్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి

పామూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించు కోవాలని తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. జగనన్న సురక్ష కార్య క్రమం బుధవారం మండలంలోని దాదిరెడ్డిపల్లె, లక్ష్మీనరసాపురం సచివాలయాల పరిధిలో ప్రారం భించారు. ఈ సందర్భంగా వలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హత ఉండి పొందలేని వారు నమోదు చేయించుకో వాలన్నారు. ఈ సందర్భంగా యాప్‌లో నమోదు ప్రక్రియను వారు ప్రారంభించి సమీక్షించారు. కార్య క్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఈఓఆర్డీ వి.బ్రహ్మానంద రెడ్డి, సర్పంచ్‌లు మన్నేపల్లి విజయ్‌శేఖర్, బద్దిపూడి శారమ్మ, ఖాదర్‌బాషా, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

వెన్నూరు (కొండపి): జగనన్న సురక్ష కార్య క్రమం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని డీఎల్‌డీఓ కె.ఉషారాణి అన్నారు. మండలంలోని వెన్నూరు, బోడవరం గ్రామాల్లోని సచివాలయాలను బుధవారం ఆమె సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. స్పందన అర్జీల నుంచి సచివాలయాల ద్వారా ప్రజలకు అం దుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ఏ విధం గా జరుగుతుందని గ్రామంలో పరిశీలన చేశారు. గ్రామస్తులతో మాట్లాడి సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు జరిగే మేలు గురించి వివరించారు. సురక్ష కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందని వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి కొన్ని గృహాలకు వెళ్లి పరిశీలన చేశారు. ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి, కార్యదర్శులు సునీత, రత్నప్రభ పాల్గొన్నారు.

పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబం లోని సమస్యలు గుర్తించి పరిష్కరించనున్నట్లు జేసీ ఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి పేర్కొ న్నారు. మండలంలోని చెరుకూరు, మాలపాడు, ముండ్లమూరివారిపాలెం గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందించి పేదల కుటుం బాల్లో చిరునవ్వు చూడటమే సీఎం జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. వైస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు సిరిగిరి గోపాల్‌రెడ్డి, గొర్రెపాటి మహేష్, దగ్గుబాటి శ్రీను, తానికొండ సుందరరావు పాల్గొన్నారు.

జరుగుమల్లి (సింగరాయకొండ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ జలజాక్షి గ్రామ సచివాలయ సిబ్బందికి సూచిం చారు. జరుగుమల్లి మండల ఎంపీడీఓ కార్యాలయం లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై గ్రామ సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వలంటీర్లను ప్రతి ఇంటికి పంపి వారికి జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, మ్యారేజ్, ఫ్యామిలీ, ఆదాయ, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్‌లతో పాటు అవసరమైన సర్టిఫికెట్లలో వారికి వెంటనే అందించే విధంగా వారి వద్ద నుంచి అవసరమైన జిరాక్స్ పత్రాలు సేకరించాలని సూచిం చారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో షెడ్యూల్ ప్రకారం ఎంపీడీఓ, తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తారని ఆమె వివరించారు. ప్రత్యేక క్యాంపులు 1వ తేదీ వావిలేటిపాడు, తూమాడు, 3వ తేదీ పచ్చవ, పైడిపాడు, 5వ తేదీ వర్ధినేనివారిపాలెం, నందన వనం, 7వ తేదీ చింతలపాలెం, ఎడ్లూరుపాడు, 10వ తేదీ కె.బిట్రగుంట, చిర్రికూరపాడు, 12వ తేదీ పాలే టిపాడు, నర్సింగోలు, 14వ తేదీ జరుగుమల్లి, చతు కుపాడు, 17వ తేదీ కామేపల్లిలో నిర్వహించను న్నట్లు ఆమె వివరించారు.

వెలిగండ్ల: జగనన్న సురక్ష పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని సచివాలయ మండల కన్వీ నర్ పొల్లా సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని పి.రాళ్లపల్లిలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం లో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు నమోదు చేసుకో వాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ మండల నాయ కులు వై నాగూర్‌యాదవ్, యెలిక నారాయణ, మేడం ఆదిరెడ్డి, యెలికె రమణయ్య, గిద్దా బ్రహ్మయ్య, గోనా జేమ్స్ పాల్గొన్నారు.



ఎల్ఎన్.పురంలో యాప్‌లో నమోదును పర్యవేక్షిస్తున్న ఎంపీడీఓ, నేతలు



వెన్నూరులో గృహ సందర్శన చేస్తున్న డీఎల్‌డీఓ ఉషారాణి

అర్హులందరికీ భూ పంపిణీ

● ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: అర్హులందరికీ భూ పంపిణీ చేసేం దుకు అధికారులు సంసిద్ధం కావాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధు సూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యక్ర మంలో బుధవారం ఆర్డీఓ టి.అజయ్ కుమార్ అధ్య క్షతన అసైన్డ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి ప్రభుత్వ భూములను గుర్తించి, తగు నివేదికలను ఆర్డీఓకు అందచేయాల న్నారు. అర్హత కల్గిన ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల వారికి భూ పంపిణీ చేద్దామన్నారు. గ్రామాల వారీగా అర్హత కల్గిన లబ్ధిదారులను గుర్తిం చి జాబితా తయారు చేయాలన్నారు. నెల లోగా పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టే విధంగా వీఆర్వోలు పారదర్శకంగా పనిచేయాలని తెలి పారు. ఆర్డీఓ అజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని శివాయి జమీదార్, ప్రభుత్వ భూము లను గుర్తించి నివేదికలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కనిగిరి మండలంలో 157.08 ఎకరాలు, హెచ్‌ఎంపాడులో 25.08 ఎకరాలు, వెలిగండ్లలో 128 ఎకరాలు గుర్తించామని తెలిపారు. 15 రోజుల్లో అన్ని మండలాల్లోని ప్రభుత్వ శివాయి జమిందార్ భూములను గుర్తించి నివేదికలు ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చ రించారు. నెల రోజుల్లో పూర్తి స్థాయి నివేదికలు అం దచేస్తామని ఎమ్మెల్యేకు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, మాజీ ఎంపీపీలు పోతు కొండారెడ్డి, బత్తుల అంజయ్య, గంగసాని హుసేన్‌రెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, ఆదినారాయణ రెడ్డి, ఆరు మండలాల తహసీల్దార్‌లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

826 పొగాకు బేళ్ల కొనుగోలు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధ వారం వేలం కేంద్రం అధికారి ఎస్.రామారావు నిర్వహించిన పొగాకు వేలంలో రైతులు 826 పొగాకు బేళ్లు అమ్ముకున్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలోని అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాలకు చెందిన పొగాకు రైతులు అమ్మకాల కోసం 871 పొగాకు బేళ్లు వేలం కేంద్రానికి తెచ్చుకున్నారు. వ్యాపారులు 826 బేళ్లు కొనుగోలు చేసి వివిధ కారణాలతో 30 బేళ్లు తిరస్కరించారు. అత్యధిక ధర కేజీ పొగాకు రూ.245 పలకగా అత్యల్ప ధర కేజీ పొగాకు 151 రూపాయలు పలికి సరాసరి ధర కేజీ పొగాకు 234.37 రైతుకి దక్కింది.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం జరిగిన వేలంలో 1065 పొగాకు బేళ్లు కొనుగోలు జరిగాయి. ఆలకూరపాడు, పాలేటి పాడు, అనంతవరం, రావివారిపాలెం, జయవరం గ్రామాలకు చెందిన రైతులు 1114 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 1065 కొనుగోలు జరగగా 49 పొగాకు బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 246 కాగా కనిష్ట ధర రూ.160 పలకగా సరాసరి రూ.230.52 ధర పలికింది. వేలంలో మొత్తం 33 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహనా ధికారి శ్రీనివాసరావు తెలిపారు.

రైతులు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి



గోకులంలో మాట్లాడుతున్న ఏఓ రంగకృష్ణ

వెలిగండ్ల: గ్రామాల్లో రైతులను ఆర్థికంగా బలపరచ డమే ఎఫ్‌పీజీ గ్రూపుల ప్రధాన లక్ష్యమని ఏఓ రంగ కృష్ణ అన్నారు. మండలంలోని గోకులం, మొగ ళ్లూరు పంచాయతీల్లో రైతు ఉత్పత్తిదారుల గ్రూపు లకు బుధవారం శిక్షణ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఒకటి నుంచి పదిమంది రైతులు ఒక గ్రూపుగా ఏర్పడాల న్నారు. ప్రతి గ్రామంలో 10 నుంచి 15 గ్రూపులుగా ఏర్పడితే వారికి విత్తనం నుంచి పంటకోత వరకు సాంకేతిక పరిజ్ఞానం, సమగ్ర యాజమాన్య పద్ధ తుల గురించి తెలియచేసి దిగుబడులు పెంచి, మం చి మార్కెట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతులను ఆర్థికంగా బలపరచడమే ఈ గ్రూపుల ప్రధాన ఉద్దే శమన్నారు. ఖరీఫ్ సీజన్లో కంది, సజ్జ, మిరప, మినుము పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మేడం ఆదిరెడ్డి, ఏపీఎం లక్ష్మీనారాయణ, పొణ్యం మురళి, హెచ్ఓ అంజలి, ఏఓలు శేషమ్మ, శైలజారాణి, సీసీలు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంపీడీఓ

పామూరు: క్షయ రహిత భారతావని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో బుధవారం ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్, టీబీ ముక్త్ పం చాయత్ కార్యక్రమంలో భాగంగా వైద్యసిబ్బంది, ఎం పీటీసీ, సచివాలయ సిబ్బందికి అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువుతగ్గడం, కళ్లెలో రక్త పడం వంటి లక్షణాలు ఉం టే వెంటనే వైద్యశాలలో సంప్రదించాలన్నారు. వ్యాధిని నియంత్రించేందుకు వైద్యశాలలో సంప్రదిం చి డాక్టర్ల సలహాలు సూచనలు పాటిస్తూ వైద్యం చేయించుకోవాలన్నారు. వైద్యసిబ్బంది గ్రామాల్లో ఇలాంటి లక్షణాలు ఉన్నవారు ఉంటే వారిని వెంటనే వైద్యశాలకు తరలించాలన్నారు. అనంతరం ఎం పీడీఓ కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ చేప ట్టారు. ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, సీహెచ్ఓ ఆవుల మురళి, సర్పంచ్ గోవర్ధన్ రాధాక్రిష్ణమూర్తి, నాయ బ్‌రసూల్, సూపర్‌వైజర్ బాబూరావు, వైద్యసిబ్బం ది, సచివాలయ సిబ్బంది, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం బృహత్తర పథకం



మాట్లాడుతున్న ఎంపీడీఓ సుకుమార్

వెలిగండ్ల: జగనన్నకు చెబుదాం పథకం ఓ బృహ త్తర పథకమని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగన న్నకు చెబుదాం, జగనన్న సురక్ష పథకం, హౌసింగ్ పథకం గురించి మండల స్థాయి అధికారులు, సచి వాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ టి. సుకుమార్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల గ్రీవెన్స్‌ను, సలహాలను నేరుగా తెలుసుకుంటారన్నారు. హెల్ప్‌లైన్ 1902 ద్వారా గ్రీవెన్స్‌ను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లవచ్చన్నారు. జగనన్నకు చెబుదాం ముఖ్య ఉద్దేశాలను ప్రజలకు చేరవేయాలన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలు 9 రకాలు ధ్రువీకరణ పత్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జగనన్న ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ముందుగా నగదు కావాలంటే ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉం దని లబ్ధిదారులకు తెలియచేయాలన్నారు. ఎంఈఓ దాసుప్రసాద్, ఏపీఎం లక్ష్మీనారాయణ, సచివా లయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై డీపీఓకు ఫిర్యాదు

టంగుటూరు: మండలంలోని సూరారెడ్డిపాలెం పం చాయతీ కార్యదర్శి కిశోర్ కాంట్రాక్టు పనుల్లో అవినీ తికి పాల్పడ్డారని ఆ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు మొలకలపల్లి సురేంద్ర బుధవారం జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో 01/07/ 2023 నుంచి 30/06/ 2024 వరకు కాంట్రాక్టు పద్ధతిపై 7 పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు 22/06/2023న పంచాయతీ కార్యదర్శి కిషోర్‌బాబు టెండర్ ప్రకటన చేశారు. మొలకలపల్లి సురేంద్ర కూడా టెండర్లు దాఖలు చేశారు. 28/06/ 2023న టెండర్లు షెడ్యూలు ఓపెన్ చేశారు. తాను దాఖలు చేసిన షీల్డు కవర్లలో దరఖాస్తులు తమ సమక్షంలో కాకుండా ముందుగానే తెరిచి మా కోటేషన్లు వేరే టెం డరుదారులకు ముందుగానే తెలపటంతో మా కంటే చిన్నపాటి వ్యత్యాసంతో టెండరు దాఖలు చేయగా అన్నీ వారికి వచ్చినట్లు ప్రకటించారు. పంచాయతీ కార్యదర్శి కిషోర్‌బాబు తీవ్రమైన అవినీతి ప్రలోభా లకు పాల్పడి మా కోటేషన్లు వేరే వారికి ముందుగానే తెలియపరిచారని, దీనిపై సమగ్రమైన విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకొని ఈ టెండర్లు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డీపీఓకు ఆయన తన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న ఎస్‌బీసీసీ సెల్ కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్

పామూరు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎస్‌బీసీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్ అన్నారు. జిల్లా ఎస్‌బీసీసీసెల్, గుడ్‌హెల్ప్ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని చిలంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్య, ఆరోగ్యం, బాలికా వికాసం, బాల్య వివాహాల నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలతో ఆరోగ్య సమస్య లతో పాటు మనస్పర్థలు ఏర్పడి వివాహ జీవితం ముళ్లబాటగా మారే ప్రమాదముందన్నారు. ఎక్క డైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమా చారం ఉంటే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, 112కు సమా చారం ఇవ్వాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై పోలీస్‌శాఖ కఠిన చర్యలు తీసుకుంటార న్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం జ్యోతి, మహిళాపోలీస్ సరోజినీ, గుడ్‌హెల్ప్ సంస్థ డైరెక్టర్ రమేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో బుధవారం కనిగిరి, హెచ్‌ఎంపాడు మండ లాలకు చెందిన నల్గురు లబ్ధిదారులకు రూ.6 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తు న్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకా లను, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రం గనాయకులరెడ్డి, మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఓకే రెడ్డి, గురు ప్రసాద్, భవనం కృష్ణారెడ్డి, సుబ్బయ్య, దాసరి మురళీ, డీలర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



గురుపౌర్ణమి గోడపత్రికను ఆవిష్కరిస్తున్న బాబా ఆలయ కమిటీ

పామూరు: పామూ రులోని సాయిబాబా ఆలయాల్లో జూలై 2, 3 తేదీల్లో గురుపౌ ర్ణమి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ పబ్బతి వెం కట సుబ్బయ్య తెలి పారు. ఈసందర్భంగా స్థానిక ఆలయంలో బుధవారం ఉత్సవాల వాల్‌పోస్ట ర్‌ను దేవస్థాన కమిటీ ఆవిష్కరించారు. 2వ తేదీ ఆదివారం గణపతిపూజ, సామూహిక పూజలు, రక్షాబంధనం, కలశస్థాపన, 3వ తేదీ సోమవారం మూల విగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, పాదస్పర్శదర్శనం, పల్లకిసేవ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తామన్నారు. :

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

కొండపి: మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగు తున్న ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి అధికారు లకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, జగనన్న ఇళ్ల కాలనీల పురోగతికి సంబంధించి వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జగనన్న కాలనీల్లో పనులు వేగవంతం చేయాలని, లబ్ధిదా రులు ఇళ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాల న్నారు. నాడు-నేడు పనులు, రోడ్లు తదితర పనులు సైతం త్వరితగతిన పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు పురోగతి గురించి మండల స్థాయి కమిటీని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ టి.సింగారావు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న గృహాలు వేగవంతం చేయాలి

మర్రిపూడి: మండలంలో మంజూరైన జగనన్న గృ హాలు వేగంగా నిర్మించాలని ఎంపీడీఓ కె.రాజశేఖర్ సూచించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యా లయంలో బుధవారం జగనన్న గృహ నిర్మాణాలు, జగనన్న సురక్షపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో జగనన్న లేఔట్స్‌లో 782 గృహాలు మంజూరయ్యాయన్నారు. అందులో 284 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. 166 బేస్‌మెంట్ లెవల్, 30 రూఫ్‌లెవల్, 37 ఇళ్లు స్లాబ్ లెవల్లో నిర్మా ణాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 265 ఇళ్లు ఇంత వరకు ప్రారంభించలేదన్నారు. తహసీ ల్దార్ సీహెచ్ కృష్ణారావు, హౌసింగ్ ఏఈ ఆర్.వెంక టేశ్వర్లు, ఏపీఎం బాబూరావు పాల్గొన్నారు.

అక్రమ లే అవుట్లు తొలగించాలి

వెలిగండ్ల: మండలంలో అక్రమ లేఅవుట్లను తొలగించాలని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి కోరారు. ఒంగోలులో బుధవారం జరిగిన జెడ్పీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఆర్ఓ స్థాయి అధికారిని నియమించి అక్రమ లేఅవుట్లపై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టా లన్నారు. అధికార పార్టీ నాయకులు అక్రమ లేఅవుట్లు వేస్తున్నారని, కొన్ని పచ్చ పత్రికల రాతల్లో నిజం లేదన్నారు. అక్రమ లేఅవుట్ల వివరాలు జేసీకి సమర్పిం చగా, జేసీ వెంటనే స్పందించి అక్రమ లేఅవుట్లను వెంటనే తొలగించాలని తహసీల్దార్‌ను ఆదేశించినట్లు జెడ్పీటీసీ తెలిపారు.